# కోడలా కోడలా కొత్తకోడలా

కోడలా కోడలా కొత్తకోడలా
రాగులిసిరి నువ్వు రంజుగుండమ్మా
వడ్లు విసిరి నువ్వు వాయపెట్టమ్మా

రాగులిసరాలేను నేను రాయెత్తలేను
రాజ్యాలు ఏలేటి నేను రాజుబిడ్డాని
వడ్లు దంచాలేను నేను వాయెత్తలేను

వాకిట్లో కూచోని వాదులాడేని
కోడలా కోడలా కొత్తకోడలా
పచ్చిపాలలోన మీగడేదమ్మా

అత్తమ్మ నీ చేతి ఆరడికన్న
అడవిలో సిరిపన్న మ్మానైన చాలు
కూర్చునే అన్నలకు నీడైన చాలు

పచ్చిపసుపు గొమ్మా బంగారిబొమ్మా
పడతి నిన్నెవరు ఏమనినారు
చింపిరీ తలాదీ చీమిడి ముక్కుదీ
చతిరీది మీయమ్మ ఏరే బొమ్మనా



మాగంటి వంశీ మోహన్ www.maganti.org contact@maganti.org

PDF created with pdfFactory trial version www.pdffactory.com

అమ్మరో ఓయమ్మ మముగన్న తల్లీ
నీ ముద్దు కోడలిని ఏమంటివమ్మా

పొద్దుపొయ్యి పొరుగిళ్ళు తిరుగొద్దంటీ
ఈదిలో కురులిడిసి కట్టవద్దంటీ
ముంజేత మునిసూరు పీకవద్దంటీ

Keywords: attA kODaLLa samvAdam, attA kODalu, jAnapada pATalu, kurulu, amma, pacchi pAlu, mIgaDa



PDF created with pdfFactory trial version www.pdffactory.com